# 17వ వసంతంలోకి సూర్య

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 1 జనవరి 2024 పేజీలు : 8


## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : 2024 నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 2024 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అబివృద్ధి చేయనున్నట్లు పేర్కోన్నారు. అన్ని మండలాల్లోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యాన్ని తీసుకొచ్చే ఏడాది కావాలని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2024 గుర్తుండిపోవాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 2023 వీడ్కోలుకై వైన్స్‌ల సమీపంలో మద్యం ప్రియులు హడావుడి




ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):

2023 సంవత్సరం వీడ్కోలుకై మద్యం దుకాణాల వద్ద మందు ప్రియుల హడావుడి మొదలైంది. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో సాయంత్రం మద్యం సీసాలు తీసుకోవడం కోసం మందు ప్రియులు కుప్పలు తెప్పలుగా వైన్స్ ల ముందు నిలిచిఉన్నారు. ముగింపు సంవత్సరం ఆనందంతో జరిపి నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి ఎంతో ఉత్సాహంతో ఉన్నారు. ఈ సందర్భంగా రాత్ర 12 గంటల సమయం వరకు మద్యం దుకాణాలు తేరవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మందు ప్రియులు సంతోషం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం స్వాగతం కోసం ప్రజలు ఆటపాటలతో కేకులు కట్ చేసి నూతన సంవత్సర ఉత్సవాలు జరువుకోవడం కోసం ఆరాటపడుతున్నారు. మద్యం ప్రియులకై ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

# కిటకిటలాడిన రిసార్ట్‌లు

- భారీ డీజే శబ్దాలతో హంగామా
- న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా ఇష్టానుసారంగా పెంచిన ధరలు
- ఒక జంటకు రూ. 5 వేల నుండి 10 వేలు చార్జ్
- రిసార్ట్ నిర్వహకులు పాటించని పోలీస్‌ల నిబంధనలు
- ఎక్కడా కనిపించని పోలీస్‌ల తనిఖీలు



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అనంతగిరికి పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండి పర్యాటకులు వేల సంఖ్యలో అనంతగిరి చుట్టుపక్కల ఉన్న రీసార్ట్‌లకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున పర్యాటకులు రావడంతో రీసార్ట్‌లు కిటకిటలాడాయి. పర్యాటకులకు పార్కింగ్‌కు స్థలం సరిపోకపోవడంతో రోడ్లపై పార్కింగ్ చేసి రీసార్ట్‌లలోకి చేరుకున్నారు. వికారాబాద్ చుట్టు సుమారు 12 రీసార్ట్‌లకు పైగా ఉండడంతో వేల సంఖ్యలో పట్టణ వాసులు వచ్చి ఇక్కడ సందడి చేశారు.

### అడ్డగోలిగా డబ్బులు వసూలు

న్యూ ఇయర్‌వేడుకలకు పర్యాటకులు వికారాబాద్ ప్రాంతానికి వేల సంఖ్యలో రావడంతో రీసార్ట్ నిర్వహకులు అడ్డగోలిగా డబ్బులు వసూలు చేశారు. ఒక్కో రీసార్ట్‌లో ఒక్కో రేటుకు పర్యాటకులకు స్టే ఇచ్చారు. ఇదే అదునుగా భావించి రీసార్ట్ నిర్వహకులు ఒక్కో వ్యక్తికి రూ. 3 నుండి 8 వేలు, ఒక జంటకు రూ. 5 నుండి రూ. 10 వేలు, ఫ్యామిలీకి రూ.10 నుండి 20 వేల వరకు వసూలు చేశారు. దీంతో ఎంతో దూరం నుండి వచ్చిన పర్యాటకులు తప్పని పరిస్థితుల్లో ఎంద ధర ఉన్నా రీసార్ట్‌లలో స్టే చేశారు.

### రీసార్ట్‌లలో భారీ శబ్దాలు

వికారాబాద్ చుట్టు పదుల సంఖ్యలో వెలసని రీసార్ట్‌లలో డీజె పాటలతో పెద్ద శబ్దాలతో మారుమ్రోగాయి. స్థానిక పోలీస్‌లు అధికారులు ప్రతి రీసార్ట్‌లో నోటీసులు ఇచ్చి నియమ నిబంధనాలు పాటించాలని చెప్పినప్పటికి అవేవి పాటించలేరు. మిగతా 3లో

# ‘కడా’ తో మారనున్న కొడంగల్ రూపు రేఖలు




కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 31): సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గం కొడంగల్ అభివృద్ధి కోసం శనివారం కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా)ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రత్యేక ఆథారిటీ ఏర్పాటుతో కొడంగల్ రూపు రేఖలు మారేందుకు అవకాశం ఉంది. కొడంగల్‌లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎ.రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. దీంతో సొంత నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ ప్రత్యేక ఆథారిటీకి వికారాబాద్ జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, నాగర్‌కర్నూల్‌లో ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న కుంచాల వెంకట్‌రెడ్డిని స్పెషల్ ఆఫీసర్‌గా డిప్యూటేషన్‌పై నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ‘కడా’తో కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాలు, మున్సిపాలిటిల్లో మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుదీకరణ, యువతకు ఉపాధి అవకాశాల కోసం ఉత్పాదకత పెంపు, నైపుణ్యాభివృద్ధికి స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, వినూత్న ఆవిష్కరణల కల్పన, విద్య, వైద్య రంగాల్లో లక్ష్యాలను చేరుకోవడం, సహజ వనరుల సద్వినియోగం, భూగర్భ జలాల అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధికి జల సంరక్షణ చర్యలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం లాంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ...2024 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సరికొత్త నిర్ణయాలతో ఆనందభరితంగా సాగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ మరియు మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్త సంవత్సరం వేళ... తనిఖీల్లో పుట్టుబడిన 9 కేజీల ఎండు గంజాయి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఒరిస్సా నుంచి ఎండు గంజాయి తెచ్చి సంవత్సర కాలంగా హైదరాబాద్లో అమ్ముతున్న ముఠా సభ్యులను వలపన్ని పట్టుకున్న నారాయణగూడా ఎక్సైజ్ స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎండి. ఖాజా మోయినుద్దీన్,ఇతర ఎక్సైజ్ పోలీస్ అధికారులు.తెలిసిన విశ్వసనీయ సమాచారం ప్రకారం... కమీషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాస్త్రీ ఆదేశాను సారం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, సికింద్రాబాద్ పవన్కుమార్ ,అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండ్ ఎన్.శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబిఎస్ క్రాస్ రోడ్లో తనిఖీలు చేపట్టారు. కొత్త సంవత్సర వేళ ... శనివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాతంలో ముమ్మరంగా చేపట్టిన ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనానం పై అనుమానస్పదంగా వెళ్తున్న విషయాన్ని గుర్తించారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా సీటు క్రింద బ్రౌన్ కలర్ టేపుతో ఉన్న మూడు ప్యాకెట్లు ,రెండు సెల్ఫోన్లను కనుగొన్నారు. ప్యాకెట్లను బయటకు తీసి పరిశీలించగా వాటిల్లో 9 కిలోల ఎండు గంజాయిని గుర్తించారు.పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను అధికారులుగా విచారించగా .... ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్గిరి జల్లా కు చెందిన ఏ 1 – మానష్ కంటి బిస్వాస్ తండ్రి రంజిత్ బిస్వాస్, ఏ 2 – బలరాం మండల్ తండ్రి దుఖేరాం మండల్గా తెలిసిందన్నారు.తాము సంవత్సర కాలంగా ఈ అక్రమ వ్యాపారం చేస్తున్నట్లుగా ఒప్పుకున్నారు.తమ రాష్ట్రం నుంచి ఎండు గంజాయిని ఛౌకగా కెజి గంజాయి రూ.3 వేలకు తెచ్చి నగరంలో అక్రమంగా రూ.8 వేలకు అమ్ముతున్నామని వెల్లడించారు. వివరాలను నమోదు చేసుకున్న అధికారులు ఎన్డిపిఎస్ యాక్ట్ – 1985 ప్రకారం గంజాయి స్మగ్లింగ్ నేరం కనుక, వెంటనే వారి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ ఎండి.ఖాజామోహినుద్దిన్ పేర్కోన్నారు.అక్రమంగా గంజాయి సరఫరా చేస్తే , ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఈసందర్భంగా హెచ్చ రించారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఎం.శివకృష్ణ,హెడ్కానిస్టేబుల్ సిహెచ్. కొండల్రావు,కానిస్టేబుల్స్ కె.సంజయ్,ఎం.కుమార్,ఇతర స్టేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

## శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃజియాగూడ కుర్మబస్తీ సమీపంలోగల చారిత్రాత్మకమైన శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో కోయల్కార్ బబ్లూ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 18మెట్ల పడిని విభిన్న రకాల పూలతో అందంగా తీర్చిదిద్దారు. జియాగూడ భజన మండలి తరపున భక్తి గీతాలపాన,భజన సంకీర్తనలతో మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. అదేవిధంగా అయ్యప్పస్వాములుసైతం ఎంతో భక్తితో భజన గీతాలు పాడుతూ భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా. భగవంత్రావు,బి.జె.పి. సీనియర్ సుదర్శన్ ముదిరాజ్,మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వాములకు అల్పహారం,భక్తులకు తీర్థ,ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కోయల్కార్ బబ్లూ స్వామి ప్రత్యేకంగా గురుస్వామి రాంమోహన్ స్వామిని, భగవంత్ రావును, సుదర్శన్ను,భజన గాయకులు ఎస్.నాగేష్,దశరథ్ గురుస్వాములను ఘనంగా సత్కరించారు.



# మండవ ప్రభాకరరావుకు గౌరవ డాక్టరేట్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి : నూజివీడు సీడ్స్ లిమిటెడ్ అధినేత మండవ ప్రభాకరరావుకు మరో విశిష్ట గుర్తింపు లభించింది. కాన్పూర్లోని చంద్రశేఖర్ ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.ఉత్తరప్రదేశ్ గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సర్ అయిన ఆనందిబెన్ పటేల్ చేతుల మీదుగా ఆయన ఈ డాక్టరేట్ అందుకున్నారు. వ్యవసాయ రంగానికి మండవ ప్రభాకరరావు అందించిన విశిష్ట సేవలు, ఆయన నిబద్ధత, నాయకత్వ లక్షణాలకు గుర్తింపుగా ఈ ప్రతిష్మాత్మక డాక్టరేట్ అందించారు. మండవ ప్రభాకరరావు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.ఆయన బెనారస్ హిందూ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ పూర్వ విద్యార్థి. బీఎస్సీ

- ప్రదానం చేసిన కాన్పూర్ యూనివర్సిటీ
- ఉత్తరప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా అందజేత

(అగ్రికల్చర్)లో యూనివర్సిటీలో రెండో ర్యాంకు, ఎంఎస్సీ (అగ్రికల్చర్)లో మొదటిర్యాంకు సాధించారు. పోస్టు గ్రాడ్యుయేషన్లో స్వర్ణపతకం, మెరిట్ స్కాలర్షిప్ సాధించారు.1973లో తన తండ్రి స్థాపించిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) పగ్గాలను 1982లో చేపట్టారు. అక్కడి నుంచి ఎన్ఎస్ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ను దినదినాభివృఎద్ధి చెందించారు. ప్రస్తుతం ఆ సంస్థ నుంచి విత్తనాలు,వస్త్రాలు,మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక విద్యుత్తు లాంటి పలు వ్యాపారాలున్నాయి. ప్రభాకరరావు వివిధ పారిశ్రామిక సంఘాలలో చురుగ్గా పాల్గొంటారు. నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఎఐ) వ్యవస్థాపక సభ్యుడు, అధ్యక్షుడు; ఇండియన్ షుగర్ అండ్ బయో ఎనర్జీ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఎ) అధ్యక్షుడు. ఐసీఏఆర్ నేషనల్ అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ అక్రెడిటేషన్ బోర్డు (ఎన్ఏఈఏబీ) సభ్యుడు. చైర్మన్, ఫిక్కీ – ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్; మొక్కల వంగడాల పరిరక్షణ, రైతు హక్కుల అథారిటీ (పిపివిఎఫ్ఆర్ అథారిటీ), కాటన్ అడ్వైజరీ బోర్డు, జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం; టెక్స్ టైల్స్ కమిటీ, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్స్, భారత ప్రభుత్వం; ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వంటి అనేక ప్రభుత్వ సంస్థలలో సభ్యుడు. ప్రభాకరరావు అందించిన సేవలకు గాను పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందాయి. వాటిలో డి.ఎస్.ఐ.ఆర్ 2002 నుంచి బెస్ట్ ఇన్–హౌస్ ఆర్ అండ్ డి నేషనల్ అవార్డు, 2007 లో బెస్ట్ విండ్ ఫామ్ అవార్డు, 2008 నుంచి 2015 వరకు బయో–అగ్రి కంపెనీ, అగ్రికల్చర్ లీడర్షిప్ అవార్డు 2009, ఇంటర్నేషనల్ సీఈఓ క్లబ్ అవార్డు 2009, ఏబిఎస్ఏ 2023 నుంచి జీవన సాఫల్య అవార్డు లాంటివి ఉన్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రభాకరరావు ఎప్పుడూ ముందుంటారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ ఉత్పాదకత కార్యక్రమాలు తదితర రంగాలలో తోడ్పడటం ద్వారా గ్రామీణ భారతదేశ అభివృఎద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మండవ ఫౌండేషన్ అనే చారిటబుల్ ట్రస్టును స్థాపించారు.

## నగర డిప్యూటీ మేయర్ను కలిసిన హనుమాన్ నగర్ నూతన కమిటీ సభ్యులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తార్నాక లోని హనుమాన్ నగర్ కాలనీ నూతనంగా ఏర్పడ్డ కమిటీ సభ్యులు ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి లను తమ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ అభివృఎద్ధికై కమిటీ సభ్యులు పలు సమస్యలను డిప్యూటీ మేయర్ దృఎష్టికి తీసుకొచ్చారు, డిప్యూటీ మేయర్ స్పందిస్తూ వారి సమస్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల మహా పాదయాత్రను పూర్తిచేసిన.. వెల్డింగ్ శ్రీనివాస్కు సన్మానం



కాప్రా,మేజర్ న్యూస్:కుషాయిగూడ నుండి కేరళ రాష్ట్రంలోని శబరిమల క్షేత్రానికి కాలినడకగా (మహా పాదయాత్ర) వెళ్లి వచ్చిన... చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ సోనియా గాంధీ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ (వెల్డింగ్ శ్రీను) ను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు. ఆదివారం కమలానగర్లోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద వెల్డింగ్ శీనును మాల ధారణలో ఉన్న పలువురు అయ్యప్ప స్వాములు... శాలువాతో సత్కరించి గౌరవించారు. నవంబర్ 18వ తేదీన సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ నుంచి నడకను ప్రారంభించి... 38 రోజులు నడకను సాగించి ... శబరిమలై చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అయ్యప్ప స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకుంటాననే దృఎఢ సంకల్పంతో పాదయాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు. అయ్యప్ప ఆశీర్వాదంతో ఆ సంకల్పం కూడా తీరిందని వివరించారు. ఈ సందర్భంగా పలువురు స్వాములు అయ్యప్ప నామస్మరణలు చేస్తూ... భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం కేలండర్ ఆవిష్కరణ



కాప్రా,మేజర్ న్యూస్:కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమైనదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ కేలండర్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలు తన దృఎష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి కృఎషి చేస్తానని అన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు సేవా దృఎక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ స్థానిక నేత నవీన్ గౌడ్, శ్రీ శ్రీనివాస కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి అసోసియేషన్ నాయకులు టాగూర్, కృఎష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్రావు, ఇంద్రారెడ్డి తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన రిసార్ట్‌లు

**మొదటిపేజీ తరువాయి...** డీజేలతో భారీ శబ్దాలు పెట్టడంతో చుట్టుపక్కల గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారింది. అదేకాకుండా అనంగిరి ఫారెస్టు చుట్టు ఉన్న రీసార్ట్‌ల నుండి భారీ శబ్దాలు రావడంతో వన్య ప్రాణులుకు కూడా అసౌకర్యం కల్పించినట్లు స్థానికులు చెబుతున్నారు.

కనిపించని పోలీస్‌ల తనిఖీలు

రీసార్ట్ నిర్వహకులు స్థానికులకు ఇబ్బందులు కల్గించేలా వ్యవహరించినప్పటికి పోలీస్ అధికారుల తనిఖీలు ఎక్కడ కపించలేదు. ఈవెంట్‌లు అర్ధరాత్రి ఒంటిగంట వరకు ముగించాలని నిబందనలు ఉన్నప్పటికి రీసార్ట్ నిర్వహకులు మాత్రం పాటించలేదు.. రాత్రి 8 గంటల నుండి- ఉదయం 4 గంటలకు వరకు తమ ఈవెంట్‌లు కొనసాగించి హంగామా చేశారు. అంతేకాకుండా 45 డిసబుల్స్ శబ్దం కంటే ఎక్కువ పెట్టడంతో స్థానికులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రీసార్ట్ కెపాసిటీకి మించి అనుమతి ఇవ్వడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వికారాబాద్ పట్టణం నుండి గ్రామాలకు చేరుకునే సాయంత్రం సమయంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. ముఖ్యంగా వికారాబాద్ నుండి జైదుపల్లి, ద్యాచారం రోడ్డు గుండా వేల సంఖ్యలో వాహనాలు వెళ్లడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కున్నారు.

## పీర్జాదిగూడ రెడ్డి ఐక్య వేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంపూర్ణ హోటల్ లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతుల మీదుగా పీర్జాదిగూడ రెడ్డి ఐక్య వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ రెడ్డి ఐక్య వేదిక అధ్యక్షులు రాజిడి వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి, నాయకులు పప్పుల అంజిరెడ్డి, పీర్జాదిగూడ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రేస్ పార్టీ కుటుంబ సభ్యులకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**టిపిసీసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్**



ఫీర్జాదిగుడా, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, నూతన సంవ త్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుదాం అంటూ మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.కొత్త ఏడాదిలో అందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరు కుం టున్నానని , నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ఇవ్వాలని ఆకాంక్షించారు

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః టీఎస్ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాష్ట్ర ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నేతలు సుధాకర్ రెడ్డికి వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో మంచి పేరు, ప్రాఖ్యతలు కలిగి మరియు తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్‌కి అత్యంత సన్నిహితులైన అర్ధ. సుధాకర్ రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. అనంతరం ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను కచ్చితంగా న్యాయం చేస్తానని రిటైర్డ ఆర్టీసీ వికారాబాద్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవిదంగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రాష్ట్ర నాయకులు టి. సంగయ్య, ఎంఎచ్ సిద్ధిక్, లక్ష్మప్ప, జిల్లా అధ్యక్షులు సాయన్న, మొయినిద్దీన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి లోక కళ్యాణం



మోమిన్‌పేట్ , మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి లోక కళ్యాణం కమనీయంగా జరిగింది. మండల పరిధిలోని చక్రంపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మల్లికార్జున స్వామి కళ్యాణం అగ్ని గుండం ప్రవేశం గ్రామంలో ఎడ్ల బండ్ల ఊరేగింపు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. స్వామివారి లోక కళ్యాణంలో పాల్గొన్న రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణం లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి, స్థానిక సర్పంచ్ వసంత, గోవింద్ రెడ్డి, మంజుల రమేష్, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జూకా రెడ్డి మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : బైటింటి ఈశ్వర్‌రెడ్డి



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుదాం అంటూ బైటింటి ఈశ్వర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరి సంపదలు ఇవ్వాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి జాతర





తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః మండలంలోని గౌతాపూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ రోజు పల్లకి సేవ, బోనాలు, ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తన కోరికలు నెరవేరాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామ పెద్దలు జర్నీ నాగప్ప మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు పల్లె వెంకటయ్య , గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్ ఎంపీటీసీ సాయి రెడ్డి,అన్ని ఏర్పాట్లు చేశారు. జాతర ఉత్సవాలు లో భాగంగా ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. స్వామివారిని పుర వీధుల గుండా పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఊరేగింపు సమయంలో భక్తులు పొర్లుదండాలు పెడుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాలు గ్రామ మహిళలు పెద్దలు యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కార్పోరేటర్ హరిశంకర్ రెడ్డి**



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుదాం అంటూ

కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షల తెలిపారు. కొత్త ఏడాదిలో అందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ఇవ్వాలని ఆకాంక్షించారు.

## దేవాలయ పనులు త్వరగా పూర్తి చేయండి - దూకుడు పెంచిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన అతి పురాతన ప్రసిద్ధ గాంచిన యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసి మే నెలలో జరిగే జాతర ఉత్సవాలు నాటికల్లా దేవాలయాన్ని హంగు హార్భర్లతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారి నరేందర్, బుల్లెట్ రాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పరశురాం ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ - మండల కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాల కోసం ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడి విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో అందరికీ సమానమైన విద్య, సమానమైన హక్కులను, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్ఎఫ్ఐ సంఘం పోరాటం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానంతో అందరికీ నష్టం ఉందన్నారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో వాటి లక్ష్య సాధనకై పోరాడుతామని శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాజేష్, దినాకర్, టిల్లు, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు -12 తర్వాత రోడ్లపై ఎవరు ఉండొద్దు -సీఐ లక్ష్మారెడ్డి**

చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 31) ః

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు పాటించి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే, బైక్లపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12గంటల తర్వాత రోడ్లపై కేక్లు కట్ చేసిన, డీజేలు పెట్టి డ్యాన్సులు చేసిన, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, ఆసభ్య పోటోలు, ఆసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. రాత్రి 12గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఒక్కరోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దన్నారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.



# బాలుడు అదృశ్యం



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 31) ః బాలుడు అదృశ్యమైన సంఘటన చేవెళ్ల పోలీస్స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన షాబాద్ పద్మమ్మ కుమారుడు శివ చేవెళ్ల ఆదర్శ పాఠశాల 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. 5గంటలకు నుంచి శివ కనపడటం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. శివ కోసం కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. గతంలో కూడా శివ ఇంటి నుంచి వెళ్లిపోయడని గ్రామస్థులు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ సర్పంచ్ ఆరోగ్యంతో మృతి



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు బద్దుల మల్లయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సిపిఎం నాయకులు మల్లయ్య భౌతికకాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామచందర్,ఏ. కుమార్ సీనియర్ పాత్రికేయులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కాలంపై గెలుపు మీదే!!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః ప్రవాహానికి కట్టలు కట్టి సంబరపడ్తాం! కాలం ప్రవాహానికి 'చత్రాలు' బిగించి 'హ్యాపీ న్యూ ఇయర్'అంటూ పండుగ చేస్తాం.కాలం నిత్యయవ్వని కదా.తాజా కదా. ప్రణాళికలు వేసుకుని గమ్యాలను ముద్దాడేందుకు కాలనియమం పెట్టుకుంటాం.కానీ ఏదైనా ఆ క్షణంలోనే మొదలు పెట్టాలి.కాలం ఎవరికోసమో ఆగదు కదా.అప్పుడే ఓ యేడాది చుట్టివచ్చింది కాలమంటే 'అవునా' అని ఆశ్చర్యపోతాం.అనంతంగా ఉన్నప్పుడు ఏదీ మనకు కొత్తగా అన్పించదు. స్ఫూర్తినివ్వదు.భళ్ళున తెల్లారిన రోజును చూసి చిన్నపిల్లాడిలా విస్మయం కాము.ఓ సెల్ఫీనో,కెమెరాలోనో,ఇంటి కిటికీలోనో దృశ్యాలను బంధించి జ్ఞాపకాలుగా మాల కట్టుకుంటాం.మూసలోకి వొంచి ప్రతిదాన్ని ప్రమాణీకరించుకుంటాం.మన హృదయం చిన్నది కదా..అందుకేనేమోదేన్నీ 'పెద్ద'గా ఉన్నప్పుడు మనసుకోకి ఇంకదు! 'జనవరి 1' మైలురాయి పెట్టుకుంటేగాని శుభాకాంక్షలు వెల్లువెత్తవు! ప్రతిక్షణంపుట్టే కాలం మనం తెరుకునేలోపే 'మాయలేడీ'లా గంతులేస్తూ పోతుంది. మాయమవుతుంది.ఎప్పుడూ మనసు తేటగా ఉండదు.వెంటపడే ఉద్యోగాలు,చదువులు,ప్రేమలు ,పనులు బాధ్యతలు మనసును నిశ్చలంగా ఉంచవు.

## అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర జయప్రదం కావాలి

**బిజెపి మహేశ్వరం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్**



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 31); గురు స్వాముల ఆశీర్వాదం తీసుకొని, అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర జయప్రదం కావాలని అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్గుల్ సహా పలుచోట్ల జరిగిన అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఇరుముడి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయన గురు స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాముల కుటుంబ సభ్యులు కాలనీవాసులు స్వచ్ఛందంగా అయ్యప్ప దిగ్విజయంగా సాగాలని కోరుకున్నారు.

## బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 31); బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. బంజారా అధ్యక్షులుగా వర్త్యావత్ రాజేష్ నాయక్, జనరల్ సెక్రటరీగా ఆంగోత్ రాందాస్ నాయక్, ఉపాధ్యక్షులుగా భాజీ సింగ్ నాయక్, సినిమా నాయక్, కోశాధికారిగా నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా రాము ఎన్నిక కావడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీకి పాత కమిటీ ధన్యవాదాలు తెలుపుతూ వచ్చే రెండు సంవత్సరాల కాలంలో బంజారా కమ్యూనిటీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ... బడంగ్ పేట్ లో మన జాతి సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికలు నిర్వహించిన సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్, రామ్మోహన్ నాయక్ గోవర్ధన్ నాయక్ జమ్లా నాయకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అందర్నీ కలుపుకొని మన జాతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఎం సీ బంజారా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేక్ జహంగీర్ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ డిసెంబర్(31):జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.పలువురు నాయకులు, కార్యకర్తలు షేక్ జహంగీర్ కి పూలదండ వేసి, శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుగులేని శక్తిగా అంబేద్కర్ సంఘంను తయారు చేస్తా

## కీసర మండల నూతన అంబేద్కర్ సంఘ అధ్యక్షుడిగా కొమ్ము సుదర్శన్ నియామకం



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః కీసర మండల అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడుగా కొమ్ము సుదర్శన్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఆదివారం కీసర దాయర మల్లన్న ఆలయం వద్ద మండల అంబెడ్కర్ సంఘం సమావేశమైంది. మండల అధ్యక్షుడు మొరుగు రవీందర్, ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్ అద్వర్యంలో జరిగిన నూతన మండల కమిటీ ఎన్నిక జరుగగా మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

నూతన అంబెడ్కర్ సంఘం సభ్యులు...

మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా కొమ్ము సుదర్శన్ కాగ ఉపాధ్యక్షుడుగా బక్కాని కుమార్ జె కె, పర్నంది వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, కోశాధికారిగా కాసుకుంట శ్యామ్,సంయుక్త కార్యదర్శులుగా: మొరుగు నవీన్, కంచెమిది సంతోష్, కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, దాయార ఐలయ్య, బత్తుల ఆంజనేయులు లను ఎన్నుకున్నారు.

తిరుగులేని శక్తిగా అంబేద్కర్ సంఘం తయారు చేస్తా..... కీసర మండలం అంబెడ్కర్ సంఘం చేసే కార్యక్రమాలు జిల్లాలోనే ఆదర్శవంతంగా వుంటాయని అందుకు తగ్గట్టుగానే కమిటీ నిర్ణయాలు వుంటాయని నూతన అంబెడ్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ పేర్కొన్నారు. 100వారాలు పూర్తిచేసుకున్న జ్ఞానమాల కొనసాగింపు ఉంటుందని తెలియజేశారు. సమావేశంలో చొక్కాపురం శ్రీరాములు, మంచాల పెంటయ్య, రాజలింగం స్వామి, గోధుమ కుంట ఎంపీటీసీ ప్రవీణ్, మాజి ఎంపీటీసీ మల్లేష్, మాజి సర్పంచ్ గంగి మల్లేష్,గరుగుల అండాలు మల్లేష్, ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి దాయర శ్రీనివాస్ బొడ శ్రీనివాస్ చినింగని బల రాజ్ బంటు శ్రీనివాస్ బొల్లి వీరేశం గొరంటి ప్రవీణ్ మరియు మండల వివిధ గ్రామ అధ్యక్షులు, కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పీఆర్టియు 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః

పీఆర్టీయూ టీఎస్ మేడ్చల్ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కీసరగుట్ట లో సంఘం రాష్ట్ర అద్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అథిగా హాజరై, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, కీసర గుట్ట దేవస్థానం ఛైర్మన్ తటాకం రమేష్ శర్మ ల కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పీఆర్టియు టీఎస్ ఎల్లప్పుడూ ఉపాద్యాయుల పక్షపాతిగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఏదైనా సంఘం తనదైన శైలీ లో పనిచేసి ఉపాద్యాయుల సమస్యలు పరిష్కారం కోసం పనిచేసి, మెప్పు పొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక కీసర మండల అధ్యక్షులు జేపీఆర్ విట్ఠల్, ప్రధాన కార్యదర్శి చీర యాదగిరి, మేడ్చల్ జిల్లాలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా బాధ్యులు మండల బాధ్యులు పాల్గొన్నారు.



# పెళ్లి కోసం ఆర్థిక సహాయం

మర్పల్లి,మేజర్న్యూస్(డిసెంబర్31)ఃవికారాబాద్ మున్సిపల్ పరిధి లోని గంగారం కుచెందిన ఎండి మోయిజ్ తన కూతురు పెళ్లి చేయడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యు.రవీందర్ గారి ద్వారా తెలుసుకున్న ఎస్కెఆర్ ట్రస్ట్ చైర్మన్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎస్.కొండల్ రెడ్డి,పట్లూర్ ఎంపిటిసి స్వప్న సురేశ్ లు వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.... మోయిజ్ పరిస్థితి చెప్పిన వెంటనే ఆర్థిక సహాయం చేసిన కొండల్ రెడ్డి,సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



# రౌడీలు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలి

- గ్రామాలలో గస్తీ ముమ్మరం చేయాలి
- కరణ్ కోట్ పోలీస్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ
- తాండూరు డీఎస్పీ జీ. శేఖర్ గౌడ్




తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః గ్రామాల్లో గస్తీ ముమ్మరం చేసి శాంతిభద్రతలను పరిరక్షించాలని తాండూరు డి.ఎస్.పి జీ. శేఖర్ గౌడ్ అన్నారు. ఆదివారంకరణ్ కోట్ పోలీస్టేషన్ సందర్శించారు. పోలీస్టేషన్లో పలు రికార్డులను, పెండింగ్ కేసుల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు గ్రామాల ప్రజలతో తత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. పోలీస్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. గ్రామాల్లో గస్తీ ముమ్మరంగా చేపట్టాలన్నారు. పాత నేరస్తులు,రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించి నేరస్తులకు శిక్ష పడే విధంగా దృష్టిసారించాలన్నారు. ప్రజలు ఎవ్వరు నేరాలకు పాల్పడకుండా, చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాంబాబు, ఎస్ఐ మధుసూధన్ రెడ్డి, ఎస్సై విమల సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఇవాళ శ్రీ మల్లికార్జున స్వామిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు తాండూర్ రూరల్ మేజర్ న్యూస్తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో ఘనంగా నిర్వహిస్తారు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూర్ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని ఆ స్వామి వారిని కోరుకున్నారు అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు శ్రీ మల్లికార్జున దేవస్థానానికి సిసి రోడ్డు నిర్మాణం కాంపౌండ్ వాల్ కు ఎమ్మెల్యే నిధుల నుండి డబ్బులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు జన్నే నాగప్ప, గ్రామ పెద్దలు పటేల్ రామ్ రెడ్డి, పూజారి చంద్రస్వామి, రామ్ చంద్రారెడ్డి, రాసనం వెంకటరెడ్డి, జన్ని మహేష్ కుమార్, పటేల్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్సి చైర్మన్ రవీందర్ గౌడ్, వడ్డే శ్రీనివాస్, బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్, చేరికర్ జనార్ధన్ రెడ్డి, రాసనం మల్ రెడ్డి, తాండూర్ మండల పార్టీ జగదీష్, సాయిపూర్ బాల్ రెడ్డి పూజారి చంద్ర స్వామి, పల్లె వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు మల్లేశం, శివరాజ్, వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కళలను ప్రోత్సాహిస్తూ, కళాకారులను గుర్తించడం సంస్కార భారతి లక్ష్యం..

## సంస్కారభారతి రాష్ట్ర కార్యదర్శి సి. వేణుగోపాల్ రావు





వికారాబాద్,మేజర్న్యూస్(డిసెంబర్31)ః నేటి ఆధునిక సమాజంలో అంతరించిపోతున్న కళలని, కళాకారులని గుర్తించి వారిని ప్రోత్సహించడం సంస్కార భారతి లక్ష్యం అని సంస్కార భారతి తెలంగాణ ప్రాంత కార్యదర్శి సి. వేణు గోపాల్ రావు అన్నారు. ఆదివారం సంస్కార భారతిఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో తబలా కళాకారుల సమ్మేళనం సంస్కార భారతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తబాలా కళ కారులకి మార్గ దర్శనం చేయడానికి తబలా గురువులు అయినా చక్రవర్తి, ఖాన్, మంభాపూర్ శ్రీనివాస్ విచ్చేసి కళ కారుల అనుమానాలు నివృత్తి చేస్తూ, వారికీ మెలుకువలు నేర్పించారు. ఈ సందర్భంగా సంస్కార భారతి రాష్ట్ర కార్యదర్శి వేణు గోపాల్ రావు మాట్లాడుతూ అంతరించి పోతున్న నేటి సమాజం లో కళాకారులను, కళలను ప్రోత్సహించి, వాటిని కాపాడుకోవడమే సంస్కార భారతి లక్ష్యం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ఎన్నో రంగాల్లో నైపుణ్యం పొంది ఉన్నారని అలాంటి వారిని గుర్తించి, వారికి సరైన వేదికల ద్వారా గౌరవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది తబలా కళాకారులు 30 గ్రామాలలో నుండి వచ్చి స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ఘనంగా సాత్విక్ జన్మదిన వేడుకలు - జిల్లా సర్వే సంఘం అధ్యక్షులు సెడ్రెక్ సుధాకర్





మోమిన్పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః ఘనంగా సాత్విక్ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు జిల్లా సర్వే సంఘం అధ్యక్షులు సెడ్రెక్ సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని హెల్ప్ ఆల్ సొసైటీ అనాథ పిల్లల పాఠశాలలో జిల్లా సర్వే సంఘం అధ్యక్షులు షెడ్రెక్ సుధాకర్ పెద్ద కుమారుడు సాత్విక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సాత్విక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి హెల్ప్ ఆల్ సొసైటీ అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తండ్రి బాటలో కుమారుడు స్నేహితులతో సంఘంలో ఇలా జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జన్మదిన వేడుకలో సెల్ఫ్ హాల్ సొసైటీ ప్రిన్సిపల్ సుందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరాటం 'ఎర్రజెండా'తోనే సాధ్యం

## సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవంలో సీపీఐ నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 31): ప్రజా సమస్యలపై పోరాటం ఎర్రజెండా సీపీఐ పార్టీతోనే సాధ్యమని పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్, నియోజకవర్గ ఇంచార్జ్ ఎండీ.మహిమూద్ అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చంద్రకల్ గ్రామంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి వారు మాట్లాడారు. భారతదేశంలో ఎన్ని రంగుల జెండాలు ఉన్నా ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం, సమస్యలపై సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆహర్నిషలు సీపీఐ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. పోరాటాల ద్వారా దున్నె వాడికి భూమి అని నినాదించి పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మూతుల రాజు, ఏఐవైఎఫ్ తాలూకా నాయకుడు ఎండీ.ముస్తాఫ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్, రహీం, నాయకులు ఎర్రరాజు, అనంతమ్మ, సాయప్ప, లక్ష్మప్ప, రఫీ, సురేశ్, సోను, చాకలి గుండప్ప పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 31): భీమా కోరేగావ్ 206వ శౌర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించే దళితుల ఆత్మగౌరవ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎరన్పల్లి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మార్టిస్ కమిటీ సభ్యుడు కోస్గి దస్తప్ప తెలిపారు. ఆదివారం స్థానిక ఐబీలో వారు విలేకరులతో మాట్లాడుతూ 1818 సంవత్సరం, జనవరి 1న రెండవ బాజీరావు ఆరాచకాలను ఎదిరించి విజయాన్ని సాధించిన దళిత మహర్ వీరుల ధైర్య సాహసాలు, వారి జీవిత చరిత్ర ముందు తరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం జనవరి 1న విజయోత్స ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీలో కొడంగల్ నియోజకవర్గంలోని దళిత, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్ అధ్యక్షుడు సాయికుమార్, అంబేడ్కర్ సంఘం రావులపల్లి అధ్యక్షుడు హనుమంతు, ఉడిమేశ్వరం వెంకట్, మహేశ్, శ్రీనివాస్, అజయ్కుమార్, సోమేశ్వర్, అంజి, భాను, శశి తదితరులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీ ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు - చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్ (డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. పోచారం మున్సిపాలిటీ సర్వతో మాఖాభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలు ఫలించాలని చైర్మన్ ఆకాంక్షించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కుమ్మరి స్వామి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ఃనిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పగిడాల లక్ష్మి కుమార్తె వివాహానికి 5100 రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తనకు తోచిన ఆర్థిక సహాయం అందిస్తూనే ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుంటి సాయిలు ,గాదె వెంకటరమణ ,గోదా శివకుమార్, చిట్టెల యాదయ్య, మంచమె?ని మల్లేష్, మంచమొని జంగయ్య, పగిడాల కృష్ణయ్య, దారమొని నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయం

## మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా జనరల్ సెక్రెటరీ హుస్సైని



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ఃగ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయమని మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్ ఎస్ ఎం ఎం హుస్సైని అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మోడల్ స్కూల్ లో జరిగిన ఫేర్వెల్ పార్టీలో ఆయన పేర్కొన్నారు. ఇటీవలే వరంగల్ లో జరిగిన బీచ్ వాలీబాల్ గవర్నమెంట్ లో పాఠశాలకు చెందిన చరణ్ అనే విద్యార్థి నేషనల్ కు సెలెక్ట్ కావడంతో విద్యార్థిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. చరణ్ ని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు క్రీడల్లో రాణించాలని చెప్పారు.

# మంజూరుచేసిన యూనిట్లను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃమంజూరు చేసిన యూనిట్లను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని, టి.ఎస్. ఐపాస్ స్కీంకింద దరఖాస్తు చేసుకున్న యూనిట్లకు 30 రోజుల్లో అనుమతులు మంజూరు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రొత్సాహక కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ టి.ఎస్. ఐపాస్ స్కీంకింద వివిధ పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాసుతలు సంబంధిత శాఖలవద్ద సరైన పత్రాలు సమర్పించనందున పెండింగ్లో ఉన్న వాటిపై సమీక్షా నిర్వహించి వాటికి త్వరగా అనుమతులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్‌దే



▶▶ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి భారీ చేరికలు

▶▶ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల వద్దకు పాలన వచ్చిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని మున్సిపాలిటీ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుక నర్మద పరుశురాం, దమ్మాయిగూడ పట్టణ టిఆర్ఎస్ పార్టీ ముస్లిం విభాగం ప్రధాన కార్యదర్శి మమ్మద్ యూన్నిస్, మాల సంఘం అధ్యక్షుడు మోత రాజేంద్రప్రసాద్, టిడిపి నాయ కులు సలగాల కనకరాజు తో పాటు సుమారు 100 మంది బిఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామరావు అధ్యక్షతన, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు అధ్వర్యంలో వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారినీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఇన్నాళ్లు రాష్ట్రంలో గడీల పాలన, స్థానికంగా దోడిపి పాలన సాగిందని ఆరోపించారు. నాలుగున్నర కోట్ల ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణలో ఆవిష్కృ తమైందని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే పై చేయి అవుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు చేయి చేయి కలిపి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తుందని చెప్పారు. అభయహస్తంలోని ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలతో దరఖాస్తులు ఇప్పించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గోగుల సరిత, కౌన్సిలర్ వరగంటి వెంకటేష్, దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు సుమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ గౌడ్, ఈగ రాజు ముదిరాజు, పోలు సంతోష్ గౌడ్, సాయి గౌడు, దిలీప్, శ్రీనివాస్ నాయక్, సిరిసిల్ల శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, టిడిపి పార్టీ కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు కార్యకర్తలు, తదితరులు మాల సంఘం సభ్యులు సాయిబాబు , నాగరాజు, సంఘ పెద్దలు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : కలెక్టర్ గౌతం పోట్రూ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః నూతన సంవత్సరంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విరాజిల్లాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం 2024లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు, ఆశయాలతో ముందుకెళ్ళాలని కోరారు. ప్రకృతిలో ఉన్న అందాన్ని... సున్నితమైన భావాలను అందమైన మనస్సును హత్తుకొనేలా నూతన సంవత్సరంలో మాత్రమే కాకుండా ప్రతినిత్యం... జీవితాంతం ఆస్వాదిస్తూ ఉండాలని కలెక్టర్ గౌతం అన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

# 5 వందల సంవత్సరాల నిరీక్షణ దివ్యమైన రామ మందిరం

## ఆర్ఆర్ఎస్ మహేశ్వరం జిల్లా ప్రచారక్ ఆంజనేయులు

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) 5 వందల సంవత్సరాల నిరీక్షణ భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణం అయిందని ఆర్ ఆర్ ఎస్ మహేశ్వరం జిల్లా ప్రచారక్ ఆంజనేయులు తెలిపారు. గ్రామాలకు చేరుకున్న అయోధ్య రామయ్య అక్షింతలు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కేంద్రంలో శ్రీ అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు అక్షంతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రేవల్లి రాజు శర్మ వేద మంత్రాలతో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం గ్రామాలకు అక్షంతల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ ఆర్ ఎస్ మహేశ్వరం జిల్లా ప్రచారకఖ్ శ్రీ ఆంజనేయులు మాట్లాడుతూ.. 5 వందల సంవత్సరాల నిరీక్షణ తర్వాత సాఫల్యమైన అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ట రోజు2024 జనవరి 22 న హిందువులందరూ దీపావళి పండుగల ప్రతీ హిందూ కుటుంబాలలో తప్పనిసరిగా దీపాలను వెలిగించి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. ఈ అక్షింతలు ప్రతి హిందువు కుటుంబాలకు చేరేవిధంగా గ్రామ సంయోజఖ్ లు హిందూ బంధువులు అందరు పనిచేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ సంయోజఖ్ కందడి శ్రీరామ్, ఆర్ ఎస్ ఎస్ కందుకూరు ఖండ కార్యవహ మొగిళ్ళ శ్రీకాంత్,



సహ కర్యావహా గౌర శ్రీను, ప్రవీణ్ ఖండ కార్య కారనీ నర్ల విష్ణు, అబ్రాబాద్ మనోహర్, ఎమ్మ సురేష్, ఢిల్లీ అనిల్, సాయి ,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ భౌద్ధిఖ్ ప్రముఖ్ కంబాలపల్లి గిరిబాబు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 సంవత్సర క్యాలెండర్ ను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, జనరల్ సెక్రటరీ జంగారెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్త, ఆర్గనైజషన్ సెక్రటరీ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాసం, శరీర దారుఢ్యానికి పెంపొందిస్తాయి : ఎంపీపీ కృపేష్




ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): క్రీడలు మానసిక, శారీర దారుడ్యానికి పెంపొం దించడానికి దోహదపడతాయని ఎంపీపీ కృాపేష్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఎలిమినేడు గ్రామంలో మంచి రెడ్డి విక్రం రెడ్డి 6వ స్మారక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం నిర్వహించిన క్రీడలు అభినం దనీయమని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం, క్రీడాకారులు ఓటమికి గుర్రైనమని నిరుత్సాహానికి గురి కావొద్దని యువకులకు సూచించారు. గ్రామాలలో క్రీడా మైదానం ఏర్పాటు కోసం తమ వంతు కృాషి చేస్తానన్నారు. అనంతరం క్రికెట్ క్రీడలలో విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులకు నగదు తో పాటు మెమొంటోలను ప్రధమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): మండల పరిధిలోని కందుకూరి గ్రామ నవయుగ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్మగల మనోహర్, ఉపాధ్యక్షులుగా కోడిగంటి రవి, గడ్డం ప్రదీప్, ప్రధాన కార్యదర్శులు గడ్డం అనిల్, కొమ్మ గల నవీన్ కుమార్, కోశాధికారిగా కొమ్మ గల్ల రాకేష్, మాజీ అధ్యక్షులు కొమ్మగల చెన్నకేశవులు, యాదగిరి, గిరి, కృష్ణ, భూమేష్, రాకేష్, రవి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.